# ఇండియాలో సాంస్కృతిక వారసత్వం

1. భారతదేశంలో బ్రిటీష్ అధికార స్థాపనకు ముందు గ్రామీణ సామాజిక, ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండేది?
   – స్వయం పోషకత్వంగా

2. బ్రిటీష్ వారు శిస్తును ఏ రూపంలో వసూలు చేసేవారు?
   – నగదు

3. ఆంగ్ల విద్యను బోధించే పాఠశాలలను ఆంగ్లేయులు మొదట ఎక్కడ ప్రారంభించారు?
   – మద్రాస్

4. ఏ చట్టం ప్రకారం బ్రిటీష్‌వారు భారతదేశంలో విద్యాభివృద్ధికి లక్ష రూపాయలు కేటాయించారు?
   – 1813 చార్టర్ చట్టం

5. ఆంగ్ల విద్య అభ్యసించడం ద్వారానే భారతదేశ పురోభివృద్ధి సాధ్యమని వాదించిన భారతీయ ప్రఖ్యాత సంఘ సంస్కర్త?
   – రాజా రామ్మోహన్ రాయ్

6. బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం భారతదేశంలో ఆంగ్లవిద్యను ప్రవేశపెట్టాలని ఏ సంవత్సరంలో నిర్ణయించింది?
   – 1835

7. ఇంగ్లిష్ తెలిసిన భారతీయులకు ఏ సంవత్సరం నుంచి ప్రభుత్వ గుమాస్తా ఉద్యోగాలు లభించాయి?
   – 1844

8. ఆంగ్ల విద్య భారతీయుల్ని ఏ విధంగా ఆలోచింపజేసింది?
   – సాంఘిక సంస్కరణల వైపు

9. బ్రిటీష్‌వారు భారతదేశంలో ఏ సంవత్సరంలో రైలుమార్గాలు ప్రవేశపెట్టారు?
   – 1853లో

10. సింధు నాగరికత గురించి మొదటిసారిగా ఎప్పుడు జరిపిన పురావస్తు తవ్వకాల ద్వారా తెలిసింది?
    – 1921–22

11. సింధు నాగరికత సంస్కృతి భారతదేశంలో ఏ కాలంలో విలసిల్లినట్లు తెలుస్తుంది?
    – క్రీ.పూ. 3000 నుంచి క్రీ.పూ. 1500 వరకు

www.sakshieducation.com

12. సింధు నాగరికతకు చెందిన ఏ పట్టణాలను మొదటగా గుర్తించారు?

– హరప్పా, మొహెంజోదారో

13. మొహెంజోదారో పట్టణం ప్రస్తుతం ఎక్కడ ఉంది?

– పాకిస్థాన్‌లోని లార్కానా జిల్లాలో (సింధ్ ప్రావిన్స్)

14. హరప్పా ప్రస్తుతం ఏ రాష్ట్రంలో ఉంది?

– పంజాబ్‌లోని మాంటీగోమరి జిల్లా

15. సింధు నాగరికత మన దేశంలోని ఏ ఏ ప్రాంతాల్లో విస్తరించి ఉండేది?

– పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, హర్యానా

16. సింధు నాగరికత విశిష్ట లక్షణం?

– పట్టణ నాగరికత

17. సింధు నగర సంస్కృతికి అత్యుత్తమ ఉదాహరణ?

– మొహెంజోదారోలోని మహా స్నానవాటిక

18. సింధు నాగరికత అంతమవడానికి ప్రధాన కారణం?

– కచ్చితంగా చెప్పలేం

19. సింధు నాగరికత తర్వాత భారతదేశంలో వృద్ధి చెందిన నాగరికత?

– ఆర్య నాగరికత

20. ఆర్యులు ఎవరు?

– ఇండో–యూరోపియన్ వంశస్థులు

21. మొదట ఆర్యులు భారతదేశంలో ఎక్కడ సంచరించారు?

– పంజాబ్‌లోని పచ్చిక బయళ్లలో

22. భారతదేశంలో ఆర్యులు ఎక్కడ స్థిరపడ్డారు?

– గంగా – సింధు మైదానంలో

23. షోడశ మహాజనపదాల (16 జనపదాలు)ను ఆర్యులు ఏ శతాబ్దం నాటికి ఏర్పాటు చేసుకున్నారు?

– క్రీ.పూ. 6వ శతాబ్దం

24. వేదసాహిత్యం సృష్టికర్తలు?

– ఆర్యులు

25. కనిష్కుడి కాలంలోని శిల్పకళను ఏమని పిలుస్తారు?

– గాంధార శిల్పకళ (గ్రీకో–బౌద్ధమత కళ)

26. గాంధార కళకు చెందిన విశిష్ట లక్షణం?

– బుద్ధుని ముఖ లక్షణాలు, నొక్కుల జుట్టు

27. జైనమతం నుంచి ప్రేరణ పొందిన శిల్పకళ?

– మధుర కళ

28. కృష్ణానది లోయలో ఆవిర్భవించిన శిల్పకళ?

– అమరావతి కళ

29. పూలు–పద్మాలను అద్భుతంగా చిత్రీకరించడం ఏ కళ ప్రత్యేకత?

– అమరావతి కళ

30. గుప్తుల వాస్తు శిల్పకళకు ప్రసిద్ధిగాంచిన రాతి ఆలయాలు ఎక్కడ ఉన్నాయి?

– దేవ్‌గఢ్ (ఝాన్సీ) సారనాథ్ (బెనారస్)

31. భితర్‌గావ్ ఇటుకల ఆలయం ఏ రాష్ట్రంలో ఉంది?

– ఉత్తరప్రదేశ్

32. మహాబలిపురంలో ఏడు పగోడాలను నిర్మించిన రాజు?

– నరసింహవర్మ

33. చోళుల వాస్తు శిల్పానికి మచ్చుతునక?

– బృహదీశ్వరాలయం (తంజావూర్)

34. తంజావూర్‌లోని బృహదీశ్వరాలయాన్ని రాజరాజ చోళుడు ఏ సంవత్సరంలో నిర్మించాడు?

– క్రీ.శ. 1009

35. రాగితో చేసిన అతిపెద్ద నటరాజ విగ్రహం ఎక్కడ ఉంది?

– చిదంబరం

36. ఢిల్లీ సుల్తానుల వాస్తు శిల్పశైలిని ఏమని పిలుస్తారు?

– ఇండో–సరెసెనిక్ శైలి

37. కుతుబుద్దీన్ ఐబక్ కువ్వత్–ఉల్–ఇస్లామ్ మసీదును దేనికి చిహ్నంగా నిర్మించాడు?

– ఢిల్లీ ఆక్రమణకు (క్రీ.శ. 1193లో)

www.sakshieducation.com

38. కుతుబ్‌మినార్ నిర్మాణాన్ని కుతుబుద్దీన్ ఐబక్ ప్రారంభించగా పూర్తి చేసినవారు?
   – ఇల్‌తుత్‌మిష్

39. ప్రఖ్యాత చరిత్రకారుడైన పెర్గూసన్ ప్రశంసించిన కట్టడం?
   – కుతుబ్‌మినార్

40. విఠలస్వామి ఆలయం, హజారా రామస్వామి ఆలయాలను నిర్మించినవారు?
   – శ్రీకృష్ణదేవరాయలు

41. మొగల్ చక్రవర్తుల్లో భవన నిర్మాణాలపై ఆసక్తి చూపనివాడు?
   – ఔరంగజేబ్

42. భారతీయుల కళా నైపుణ్యాన్ని విశ్వసించక పర్షియా కళాకారులను భారత్‌కు రప్పించిన మొగల్ చక్రవర్తి?
   – బాబర్

43. హిందూ – ముస్లిం సమ్మేళన వాస్తు శిల్పకళకు ప్రాధాన్యతనిచ్చిన మొదటి మొగల్ చక్రవర్తి?
   – అక్బర్

44. ఇండో–పర్షియన్ చిత్రలేఖన సంప్రదాయానికి పునాదివేసిన మొగల్ చక్రవర్తి?
   – అక్బర్

45. మొగల్ మినియేచర్ చిత్రలేఖనాన్ని ఆదరించిన మొగల్ చక్రవర్తి?
   – జహంగీర్

46. భారత్–పర్షియన్ వాస్తుశిల్పకళను ఆదరించినవాడు?
   – షాజహాన్

47. ఢిల్లీలో ఎర్రకోటను నిర్మించిన మొగల్ చక్రవర్తి?
   – షాజహాన్

48. ప్రాచీన విద్యా, తత్వశాస్త్రాలకు ప్రసిద్ధిగాంచిన దక్షిణ భారత పట్టణం?
   – కంచి

49. జైన, బౌద్ధమతాల ప్రాబల్య కాలంలో విద్యాలయాలుగా పేరు పొందినవి?
   – జైన, బౌద్ధ ఆరామాలు

50. నలంద బౌద్ధారామం ఏ రాష్ట్రంలో ఉంది?
   – బీహార్

www.sakshieducation.com

51. ఢిల్లీలోని సామ్రాజ్య గ్రంథాలయాధికారిగా పనిచేసినవారు?

– అమీర్‌ఖుస్రూ

52. భూగోళ, ఖగోళశాస్త్ర విద్యార్థి అయిన మొగల్ చక్రవర్తి?

– హుమాయూన్

53. పండితులకు ఉపకార వేతనాలను మంజూరు చేసిన మొగల్ చక్రవర్తి?

– షాజహాన్

54. ముస్లీం మదరసాల్లోకి హిందువులను అనుమతించిన మొగల్ చక్రవర్తి?

– అక్బర్

55. హిందూతత్వ సంప్రదాయాలు (ఆస్తిక దర్శనాలు) ఏవి?

– ఆరు అవి: న్యాయం, సౌఖ్యం, వైశేషికం, యోగం, పూర్వమీమాంస, ఉత్తరమీమాంస (వేదాంతం)

56. ఆస్తిక దర్శనాల్లో బాగా ప్రాచుర్యం పొందిన సంప్రదాయం?

– వేదాంతం

57. ప్రసిద్ధ ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభట్ట ఏ రాజుల కాలంలో జీవించాడు?

– గుప్తులు

58. అద్వైతంను వ్యాఖ్యానించిన వారు?

– రామానుజాచార్యులు

59. భూమి, సూర్యుడి చుట్టూ తిరుగుతుందని మొదట చెప్పిన శాస్త్రవేత్త?

– ఆర్యభట్ట

60. చంద్రుడి మీద పడే భూమిఛాయలే గ్రహణాలకు కారణమని మొదట చెప్పినవారు?

– ఆర్యభట్ట

61. భారతదేశంలో భక్తి ఉద్యమం తలెత్తడానికి కారణం?

– ముస్లీం సూఫీ సన్యాసుల బోధనలు

62. హిందుమతం మీద ప్రభావం చూపిన ముస్లీం మతంలోని సామాజిక సమానత్వ అంశాలు?

– ఏకదేవతారాధన, విగ్రహారాధన చేయకపోవడం, సత్ప్రవర్తన

(ఇవే తర్వాత భక్తి ఉద్యమ ప్రధాన సూత్రాలయ్యాయి)

www.sakshieducation.com

63. సూఫీ సన్యాసుల్లో ప్రధాన పాత్ర వహించిన తెగలు?

– సురవర్ది, ఛిస్తి తెగలు

64. ముఖ్యమైన సూఫీ సన్యాసులు?

– షేక్ మొయినుద్దీన్ ఛిస్తీ, నిజాముద్దీన్ ఔలియా

65. భక్తి సన్యాసుల్లో ముఖ్యులు?

– రామానుజుడు, రామానందుడు, గురునానక్, మీరాబాయి, కబీర్, తుకారాం

66. భారత ప్రాచీన సాంస్కృతిక వారసత్వాన్ని వెలుగులోకి తెచ్చిన విదేశీయులు?

– విలియమ్ జోన్స్, మాక్స్‌ముల్లర్

67. భారతదేశానికి వచ్చిన ప్రారంభ క్రైస్తవ మత ప్రచారకుల్లో ప్రసిద్ధుడు?

– విలియమ్ కెరీ

68. బెంగాల్‌లో సెరామ్‌పూర్ కళాశాలను స్థాపించినవారు?

– విలియమ్ కెరీ

69. సెయింట్ జేవియర్ కళాశాల ఎక్కడ ప్రారంభమయ్యింది?

– కలకత్తా

70. ఆంగ్ల విద్య అభ్యసన ద్వారా భారతీయులు పొందిన ముఖ్యమైన లాభం?

– జాతీయవాదం పెరిగింది, సంఘ సంస్కర్తలు పుట్టుకొచ్చారు

71. స్త్రీ, శిశు మరణాలు, మానవ బలులు నిర్మూలించడానికి విలియం బెంటింక్‌తోపాటు తీవ్రంగా కృషి చేసిన బ్రిటీష్ అధికారి?

– హెర్డింగ్

72. ఈస్టిండియా కంపెనీ నుంచి పాలనాధికారాన్ని బ్రిటీష్ పార్లమెంట్‌కు అప్పగించిన 1858 చట్టం?

– ఆక్ట్ ఫర్ బెటర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 1858

73. 1858 చట్టం ద్వారా బ్రిటీష్ ఇండియాలో తొలి వైశ్రాయ్‌గా నియమితులైందెవరు?

– లార్డ్ కానింగ్

74. లార్డ్ కానింగ్ విక్టోరియా రాణి ప్రకటనను ఎక్కడ నిర్వహించిన దర్బార్‌లో తెలియజేశాడు?

– అలహాబాద్

www.sakshieducation.com

75. స్వదేశీ సంస్థానాల పాలకులకు దత్తత స్వీకరించే హక్కును రద్దు చేసిన బ్రిటీష్ వారి విధానం?

– రాజ్యసంక్రమణ సిద్ధాంతం

76. రాజ్య సంక్రమణ సిద్ధాంతం అంటే?

– వారసులులేని సంస్థానాధీశులు ఇతరుల పిల్లలను దత్తత తీసుకునే హక్కు. దీనిని రద్దుచేయడం ద్వారా బ్రిటీషు వారు ఆ రాజ్యాలను ఆక్రమించుకొని రాజుకు కొంత భరణం ఇచ్చేవారు.

77. రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని ఏ చట్టం ద్వారా రద్దు చేశారు?

– 1858 చట్టం

78. రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టిన అధికారి?

– లార్డ్ డల్హౌసీ

79. 1857 సిపాయిల తిరుగుబాటు విఫలమవడానికి అత్యంత ముఖ్య కారణం?

– బ్రిటీష్ సైనికశక్తి ముందు తిరుగుబాటు దారుల సైనిక బలం చాలా తక్కువగా ఉండటం

80. ఝాన్సీ లక్ష్మీబాయిని భారతదేశపు 'జోన్ ఆఫ్ ఆర్క్' అని కీర్తించిన ఆంగ్లేయ అధికారి?

– హ్యూరోస్

www.sakshieducation.com